క్లుప్తంగా

నేడు మెగా రోడ్‌షో

ఎమ్మెల్యే అభ్యర్థి సింహాద్రి రమేష్‌బాబు



అవనిగడ్డ: అవనిగడ్డ, మోపిదేవి, చల్లపల్లి మండలాల్లో శుక్రవారం మెగా రోడ్ షో నిర్వహించనున్నట్టు అవనిగడ్డ ఎమ్మెల్యే అభ్యర్థి సింహాద్రి రమేష్‌బాబు తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు అవనిగడ్డ వైఎస్సార్ సీపీ కార్యాలయం నుంచి ప్రారంభమయ్యే రోడ్‌షో పులిగడ్డ, మోపిదేవి, బోడగుంట, వెంటాపురం, పెద్దకళ్లేపల్లి, మంగళాపురం, లంకపల్లి, లక్ష్మీపురం మీదుగా చల్లపల్లి వరకూ సాగుతుందని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలి వచ్చి రోడ్ షోను విజయవంతం చేయాలని కోరారు.

జోరుగా ఎన్నికల ప్రచారం



మచిలీపట్నం టౌన్: వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ గురువారం నగరంలోని పలు డివిజన్లలో ఎన్నికల ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు. కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, గృహసారథులు ఇంటింటి ప్రచారం చేశారు. వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి(కిట్టు), ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావుకు ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

జగన్‌తోనే పేదల సంక్షేమం



వేములపల్లి(ఘంటసాల): పేదల సంక్షేమం సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని జెడ్పీటీసీ తుమ్మల మురళీకృష్ణ అన్నారు. ఘంటసాల మండలం వేములపల్లిలో గురువారం పార్టీ నేతలతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పథకాలు కొనసాగాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్ననే గెలిపించాలని కోరుతూ ఎమ్మెల్యే అభ్యర్థి సింహాద్రి రమేష్ బాబుకు, ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావుకు సీలింగ్ ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి గెలిపించాలన్నారు.

- ఘంటసాల పెద్దగూడెం, గోటకం, దాలిపర్రు, మల్లంపల్లి, పాపవినాశనం గ్రామాల్లో పార్టీ నేతలు గురువారం ఎన్నికల ప్రచారం విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ నేతలు, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులు, గృహ సారథులు, అభిమానులు పాల్గొన్నారు.

నాగాయలంకలో కారుమబ్బులు



నాగాయలంక: హఠాత్తుగా మారిన వాతావరణంతో గురువారం ఉదయం 11 గంటల సమయంలో మండల వ్యాప్తంగా ఆకాశంలో కారుమబ్బులు కమ్ము కోవడంతో ఒక్కసారిగా వీధులు చీకట్లు కమ్ముకున్నాయి. ఆ వెంటనే వర్షం కురవడంతోపాటు ఉరుములు, మెరుపులు వచ్చాయి. గాలులు, వర్షం కారణంగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. నాగాయలంక విద్యుత్ సెక్షన్ కింద మూడు చోట్ల లైన్లలో ఫాల్ట్ ఏర్పడటంతో మరమ్మతుల అనంతరం 3గంటల తర్వాత విద్యుత్ సరఫరా పునరుద్ధరణ సాధ్యమైంది. వర్షం ఆగాక తీవ్రమైన ఉక్కపోత ఆ తర్వాత ఎండ తీవ్రత కొనసాగడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

వైభవంగా గంగాభవానీ జాతర



కోడూరు: భక్తుల కొంగుబంగారం కోడూరు గంగాభవానీ అమ్మవారి నెల జాతర గురువారం వైభవోపేతంగా నిర్వహించారు. అనాదిగా వస్తున్న ఆచారం ప్రకారం అమ్మవారి ప్రధాన గుడి సంబరం నిర్వహించిన నెల రోజులకు మళ్లీ జాతర చేశారు. ఉదయం ఆలయ ధర్మకర్త కోట యుగంధరరావు దంపతులు అమ్మవారికి పట్టువస్త్రాలు, పసుపు, కుంకుమ, గాజులను సమర్పించారు. డప్పువాయిద్యాల నడుమ గ్రామ మహిళలు నైవేద్యాలను ఊరేగింపుగా తీసుకొచ్చారు. మెడలో గారెలు దండలు ధరించి చలువ బట్టలపై వచ్చి అమ్మవారికి మొక్కులు సమర్పించారు. అమ్మవారి మూలమూర్తికి చేసిన అలంకారం విశేషంగా ఆకట్టుకుంది. ధర్మకర్త యుగంధరరావు ఏర్పాట్లను పర్యవేక్షించగా, ప్రధానార్చకుడు కొమ్మూరి శ్రీనివాసశర్మ భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

బందరు అభివృద్ధికి కృషి చేస్తా



పెద్దకరగ్రహారంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో కిట్టుకి హారతులు ఇస్తున్న మహిళలు

కోనేరుసెంటర్: బందరు ఎమ్మెల్యేగా నియోజకవర్గ ప్రజలు తనను గెలిపిస్తే బాబా సాక్షిగా చెప్తున్నా బందరు ప్రాంత అభివృద్ధికి మీరంతా ఊహించిన దాని కంటే ఎక్కువగా కృషి చేస్తానని అసెంబ్లీ అభ్యర్థి పేర్ని (కృష్ణమూర్తి) కిట్టు తెలిపారు. మండల పరిధిలోని పెద్దకరగ్రహారం గ్రామంలో గురువారం పేర్ని కిట్టు ఎన్నికల ప్రచారం చేశారు. తొలుత కిట్టు ఫరీద్ బాబా దర్గాలోని బాబాను దర్శించుకున్నారు. ప్రత్యేక పూజల అనంతరం ప్రచారానికి బయలుదేరిన కిట్టుకి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఆయనపై పూల వర్షం కురిపించారు. మహిళలు హారతులు పట్టి విజయోస్తు అంటూ దీవించారు. ప్రచారంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కిట్టు మాట్లాడుతూ ఎన్నికల్లో ఆశీర్వదించండి అన్ని విధాలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. బందరు అభివృద్ధికి దోహదపడే ప్రభుత్వ వైద్య కళాశాల, పోర్టు నిర్మాణం గ్రామాల్లోనే చేపట్టారని గుర్తు చేశారు. దీంతో బందరు మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధి జరిగిందన్నారు. ఇక్కడ ప్రజలు తాతను, తండ్రిని ఆదరించిన విధంగా తనను ఆశీర్వదించాలని కోరారు. ఎమ్మెల్యేగా గెలిస్తే తన తాత, తండ్రిలా ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ మండల కన్వీనర్ శొంఠి ఫరీద్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



దర్గాను దర్శించి బాబా ఆశీర్వాదం అందుకుంటున్న పేర్ని కిట్టు

జగన్ పాలన దేశానికే ఆదర్శం

ప్రజలతో మమేకమైన వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు

గణపేశ్వరం(నాగాయలంక): సమున్నతమైన బాధ్యతతో ప్రజాసంక్షేమ పథకాలు నూరు శాతం అమలు చేసిన జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం దేశంలోని అనేక రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని, ఇలాంటి ప్రభుత్వం మళ్లీ రావాలని జగనన్నను గెలిపించాలని బందరు ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు కోరారు. వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మండలంలోని గణపేశ్వరం, దిండి, సొర్లగొంది గ్రామాల్లో గురువారం ఆయన ప్రజలతో మమేకమై ఆత్మీయ సమావేశాలు జరిపారు. పార్టీ ఎన్నికల నవ్య మేనిఫెస్టోను గ్రామాల్లో పెద్దలు, యువతకు వివరించారు. అవనిగడ్డ నియోజకవర్గం పార్టీ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, బర్రంకుల పీఏసీఎస్ అధ్యక్షుడు తోట సాయిబాబు, భీమా బాబూరావు, సింహాద్రి సాయి ప్రవీణ్ తదితరులు ఆయన వెంట పర్యటించారు.



నాగాయలంక మండలం బర్రంకుల గ్రామంలో గ్రామస్తులతో డాక్టర్ చంద్రశేఖరరావు, నాయకులు

బర్రంకులలో..

గణపేశ్వరం సచివాలయం పరిధిలోని బర్రంకుల గ్రామంలో గురువారం మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు భోగాది శేషగిరిరావు నేతృత్వంలో పార్టీ శ్రేణులు ఎన్నికల ప్రచారం చేశారు. చంద్రబాబు తన మీటింగ్‌లలో ఎన్ని గిమ్మిక్కులు చేసినా ప్రయోజనం లేదని ఏపీ ప్రజలు జగన్ మోహన్ రెడ్డి వెంటే ఉన్నారని తెలిపారు.

సంక్షేమ సారథి జగనన్న

సింహాద్రి రామ్ చరణ్

కె. కొత్తపాలెం(మోపిదేవి): పేద వర్గాలకు సంక్షేమ పథకాలను కరోనా సమయంలో కూడా అందించి ఆదుకున్న జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు తనయుడు యువ న్యాయవాది సింహాద్రి రామ్‌చరణ్ అన్నారు. మండల పరిధిలోని మోపిదేవి, కె. కొత్తపాలెం, పెదప్రోలు, అడపావారి పాలెం ఎస్సీకాలనీలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవారికి, అవ్వాతాతలకు, అక్కచెల్లెమ్మలకు చిన్న పిల్లలకు మేలు చేసే నాయకుడు మన జగనన్నకాగా, పేద వర్గాలకు వ్యతిరేకి చంద్రబాబు నాయుడన్నారు. పేదలకు మంచి జరుగుతుంటే ఓర్చుకోలేక సంక్షేమ పథకాల లబ్ధిని అడ్డుకున్నారని తెలిపారు. తమ అమూల్యమైన ఓట్లను అవనిగడ్డ అసెంబ్లీ అభ్యర్థి సింహాద్రి రమేష్‌బాబుకు, మచిలీపట్నం ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావుకు ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కరపత్రాలు పంపిణీ చేశారు. మండల పార్టీ కన్వీనర్ గరికిపాటి వెంకటేశ్వరావు, గ్రామపార్టీ కన్వీనర్ మత్తి వెంకట రాజా చంద్, మాజీ సర్పంచ్ చందన సుబ్బారావు, పీఏసీఎస్ చైర్ పర్సన్ తుటారం కృష్ణ, మత్తి రాంప్రసాద్, మాజీ సర్పంచ్ పాలిమెట్ల వెంకటేశ్వరావు, మాజీ ఎంపీటీసీ కైతేపల్లి విజయలక్ష్మీ, కైలా కన్నా సుబ్రహ్మణ్యం, కైలా కళ్యాణి, కాకి స్వర్ణ పాల్గొన్నారు.



కె. కొత్తపాలెంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న న్యాయవాది రామ్‌చరణ్

ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటూ కీలకం

కలెక్టర్ డీకే బాలాజీ

కృత్తివెన్ను: ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్క ఓటు కూడా కీలకమని గుర్తించి గ్రామస్తులు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. మండలంలోని నిడమర్రు గ్రామ పంచాయతీ ఎస్సీ కాలనీ(దళిత వాడ) గ్రామస్తులు రానున్న ఎన్నికలను బహిష్కరిస్తామన్న నేపథ్యంలో ఎన్నికల అధికారి డీకే బాలాజీ అప్రమత్తమై జిల్లా పోలీస్ అధికారి అద్నాన్ నయీం అస్మితో కలిసి గురువారం ఉదయం ఆ గ్రామం సందర్శించి గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామస్థుల విన్నపాలను విన్నారు. గ్రామస్థులు మోహన్, సర్వేశ్వరరావులతో పాటు పలువురు ఎస్సీ సంఘాల నాయకులు మాట్లాడుతూ తమ గ్రామంలో 50 ఏళ్లుగా పోలింగ్ కేంద్రం (బూత్ నెంబరు 208) ఉండేదని, అయితే ఈసారి ఆ కేంద్రాన్ని పక్కన ఉన్న గౌడపాలెంకు మార్చారని, దీంతో తమ మనోభావాలు దెబ్బతిన్నాయని తెలిపారు. తమ గ్రామంలోని పోలింగ్ కేంద్రమైన తుఫాను షెల్టరు శిథిలావస్థకు గురికావడంతో అక్కడికి మార్చామని చెబుతున్నారన్నారు. వాస్తవానికి తమ గ్రామంలో కమ్యూనిటీ హాల్ భవనం ఉందని, అందులోనే ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికలు జరిగాయని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. తాత్కాలికంగా అయినా పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని, కేంద్రం మార్పు చేయడంలో తప్పులు చేసిన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ గ్రామస్తులతో తాను ఏకీభవిస్తున్నానని, వారు అడిగే విషయంలో న్యాయం ఉందన్నారు. గతంలో పోలింగ్ కేంద్రం మార్పు గురించి గ్రామస్తుల అభిప్రాయాన్ని సేకరించి అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించామన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో తాత్కాలిక పోలింగ్ కేంద్రం కూడా ఏర్పాటు చేయడానికి వీలు లేదని స్పష్టం చేశారు. చదువుకున్న వారు ఎవరైనా వస్తే ఉత్తర ప్రత్యుత్తరాల దస్త్రాన్ని కూడా చూపిస్తామని చెప్పారు. అధికారిగా కాకుండా మీలో ఒకరిగా మీ వద్దకు వచ్చానని, ఓటు వేయడం మానకండి అని కోరారు. నివేదికలు పంపడంలో లోపం ఉన్నా, తప్పు జరిగితే విచారణ చేసి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ విషయంలో గ్రామస్తులకు జరిగిన ఇబ్బందులకు మన్నించాలన్నారు. గ్రామస్తులు కలెక్టర్ వద్దకు రాగా వారు దస్త్రాన్ని చూపించడంతో వారు సంతృప్తి వ్యక్తం చేశారు. తర్వాత వారంతా మాట్లాడుకుని ఎన్నికల్లో ఓటు తప్పకుండా వేస్తామని కలెక్టర్‌కు తెలియజేస్తూ వచ్చే ఎన్నికలకైనా తమ గ్రామంలోనే పోలింగ్ కేంద్రం ఉండేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో పెడన రిటర్నింగ్ అధికారి పి.వెంకటరమణ, డీఎస్పీ రమేష్, పలువురు ఎస్సీ సంఘాల నాయకులు, నిడమర్రు దళితవాడ గ్రామస్తులు పాల్గొన్నారు.



గ్రామస్తులతో మాట్లాడుతున్న కలెక్టర్ డీకే బాలాజీ, పక్కన ఎస్పీ అద్నాన్ నయీం అస్మీ

అక్కచెల్లెమ్మలకు, అవ్వాతాతలకు అండగా..

ఎమ్మెల్యే సింహాద్రి సతీమణి కెప్టెన్ లక్ష్మి



శ్రీకాకుళంలో ప్రచారం చేస్తున్న కెప్టెన్ లక్ష్మి, నిశ్చల తదితరులు

శ్రీకాకుళం(ఘంటసాల): ఆడపడుచులకు అన్నగా, అవ్వాతాతలకు కొడుకుగా, కుటుంబానికి పెద్దగా సంక్షేమ, అభివృద్ధి పథకాల ద్వారా ఆదుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంను చేయాలని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు సతీమణి కెప్టెన్ లక్ష్మి అన్నారు. ఘంటసాల మండలం శ్రీకాకుళం, సూరపనేనిపాలెం, శీలంవారిపాలెం, వీరమాచినేనిపాలెం, బీసీ కాలనీ, తెలుగురావుపాలెం గ్రామాల్లో ఎమ్మెల్యే సింహాద్రి సతీమణి కెప్టెన్ లక్ష్మి, కుమార్తె నిశ్చల, మనుమరాలు జన్య, అల్లుడు రాయుడు, పార్వతిలు గురువారం సాయంత్రం ఎన్నికల ప్రచారం విస్తృతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని ఇంటింటికీ వెళ్లి జగనన్న ప్రభుత్వంలో అవ్వాతాతలకు, అక్కచెల్లెమ్మలకు, విద్యార్థులకు, యువతకు జరిగిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు వివరించారు. ఎమ్మెల్యే అభ్యర్థి సింహాద్రి రమేష్ బాబుకు, ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావుకు మీ పవిత్రమైన రెండు ఓట్లను సీలింగ్ ఫ్యాన్ గుర్తు పై వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఘంటసాల ఏఎంసీ చైర్మన్ వెంకట్రావు, జెడ్పీటీసీ మురళీకృష్ణ, వైస్ ఎంపీపీ నాగేంద్రబాబు, సర్పంచ్ రాచూరి ప్రసాద్ బాబు, జేసీఎస్ కన్వీనర్ వేమూరి ప్రవీణ్, పీఏసీఎస్ చైర్మన్ యడ్లపల్లి బసవయ్య, చిట్టూరి రమేష్, రావూరి వాసు, సనకా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి వైఎస్సార్ సీపీ కృషి

- రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించండి
- విజయీభవ యాత్రలో జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక

పెడన: ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్న జగన్ మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా చేసుకునేందుకు మీరంతా రెండు ఓట్లు కూడా ఫ్యాన్ గుర్తుపై వేయాలని వైఎస్సార్ సీపీ పెడన అసెంబ్లీ అభ్యర్థి ఉప్పాల రమేష్(రాము)భార్య, జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక అన్నారు. ఆమె మండలంలో గురువారం విజయీభవ యాత్ర నిర్వహించారు. కట్లపల్లి, మడక, నందమూరు గ్రామాల్లో రోడ్ షో చేశారు. పలుమార్లు వాహనం నుంచి కిందకు దిగి ఓటర్లను కలిసి ఓటేయాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెడన ఎమ్మెల్యే అభ్యర్థిగా తన భర్త రాము(రమేష్)ను, ఎంపీ అభ్యర్థిగా చంద్రశేఖరరావును గెలిపించాలని కోరారు. ఇప్పటికే జగనన్న హయాంలో అభివృద్ధి పరుగులు పెట్టిందన్నారు. సంక్షేమ ఫలాలు అందరికీ అందాలన్నా, పింఛన్లు ఇంటికి తీసుకువచ్చి ఇచ్చే వలంటీర్ వ్యవస్థ నిలవాలన్నా జగనన్న సీఎం అవ్వాలని, ఇక్కడ రామును ఎమ్మెల్యేగా మీరంతా గెలిపించాలని కోరారు. వామెతో పాటు ఎంపీపీ రాజులపాటి వాణి, ఆయా గ్రామాల సర్పంచులు, వైఎస్సార్ సీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



విజయీభవ యాత్రలో అభివాదం చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక

గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేశారు

నడకుదురు(చల్లపల్లి): సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థ ద్వారా గ్రామ స్వరాజ్యం సాకారం చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని అవనిగడ్డ ఎమ్మెల్యే అభ్యర్థి సింహాద్రి రమేష్‌బాబు తనయుడు వికాస్ తెలిపారు. గురువారం రాత్రి నడకుదురు, రాముడుపాలెం గ్రామాల్లో వికాస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మేనిఫెస్టో వివరించారు. ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్, ఎమ్మెల్యే అభ్యర్థి సింహాద్రి రమేష్ బాబులను గెలిపించాలని కోరారు. చల్లపల్లి మండలం నడకుదురు శివారు నాదెళ్లవారిపాలెంలో ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు కుమార్తెలు సింహాద్రి నిశ్చల, రమేష్ బాబు బంధువులు, కుటుంబ సభ్యులు ఎన్నికల ప్రచారం చేశారు. అవ్వాతాతలకు ప్రతినెల ఒకటో తేదీ పింఛన్ వలంటీర్ల ద్వారా ఇంటికి చేరాలంటే సీలింగ్ ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేయాలని అభ్యర్థించారు.

చల్లపల్లి: ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయం సాధిస్తుందని మండల పార్టీ అధ్యక్షుడు శీరం వెంకట సత్యనారాయణ (నాని) అన్నారు. గురువారం రాత్రి చల్లపల్లి మండలం లక్ష్మీపురం శివారు రామానగరంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మంగళాపురంలో పీఏసీఎస్ చైర్మన్ పేరం నాగిరెడ్డి, యార్లగడ్డలో సర్పంచ్ యార్లగడ్డ హేమాంజనేయ ప్రసాద్, వక్కలగడ్డలో సర్పంచ్ వల్లూరు ఉమ, పాగోలులో సర్పంచ్ తోట శ్రీనివాసు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం చేశారు.



అభివాదం చేస్తున్న సింహాద్రి వికాస్

వైఎస్సార్ సీపీదే మళ్లీ అధికారం



విశ్వనాథపల్లిలో ప్రచారం చేస్తున్న వికాస్



చినగుడుమోటులో ప్రచారం చేస్తున్న ఉజ్వల

సింహాద్రి వికాస్

కోడూరు: సార్వత్రిక ఎన్నికల్లో ప్రజల సంపూర్ణ మద్దతు వైఎస్సార్ సీపీకే తెలుపుతారని, మళ్లీ అధికారంలోకి తమ ప్రభుత్వమే రాబోతుందని యువనేత సింహాద్రి వికాస్ అన్నారు. గురువారం మండలంలోని విశ్వనాథపల్లి, నారేపాలెం, సాలెంపాలెం గ్రామాల్లో వికాస్ విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేశారు. చినగుడుమోటు, పెదగుడుమోటు గ్రామాల్లో సింహాద్రి రమేష్‌బాబు కుమార్తె ఉజ్వల ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు మేలు చేయడంతో పాటు కరోనాలాంటి విపత్కర పరిస్థితుల్లో సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపాయని వికాస్ అన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానంటూ సీఎం జగనన్న ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి, మళ్లీ ధైర్యంగా ఓటు అడిగేందుకు ప్రజల్లోకి వచ్చామని వికాస్ అన్నారు. తన తండ్రి రమేష్‌బాబును ఎమ్మెల్యేగా, డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావును ఎంపీగా గెలిపించాలని, రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేయాలని వికాస్, ఉజ్వల కోరారు. పార్టీ జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ గుర్రం బసవయ్య, సర్పంచి కొప్పనాతి శేషుబాబు, పీఏసీఎస్ చైర్‌పర్సన్ చిట్టిప్రోలు బ్రహ్మారావు, నేతలు బడే సూర్యనారాయణ, చిట్టిప్రోలు విజయభాస్కరరావు, అప్పికట్ల ప్రసాద్, దాసరి నాగత్రాసు, షేక్ ఇబ్రహీం, దాదా అన్సారీ, పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పథకాల కొనసాగింపును నిర్ణయించేవి ఈ ఎన్నికలే



పఠాన్‌పేటలో ఇంటింటి ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు

గూడూరు: రాష్ట్రంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాల కొనసాగింపును నిర్ణయించేవి ఈ ఎన్నికలేనని, జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని గూడూరు ఎంపీపీ ఎస్.మధుసూదనరావు, జెడ్పీటీసీ సభ్యుడు వేముల సురేష్‌రంగబాబు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా గూడూరు పఠాన్‌పేటలో పార్టీ శ్రేణులతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ప్రజలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి మద్దతుగా నిలవాలని కోరారు. ముస్లిం రిజర్వేషన్లను ఎత్తివేస్తామని స్పష్టంగా చెబుతున్న బీజేపీతో పొత్తు పెట్టుకున్న చంద్రబాబుకు గుణపాఠం చెప్పాలని ముస్లింలను కోరారు. కార్యక్రమంలో సర్పంచి ఎల్.సులోచనారాణి, కేడీసీసీబీ డైరెక్టర్ ఎం.రత్నారావు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు శ్రీకుమార్, పార్టీ నాయకులు జి.రవికుమార్, యూసుఫ్‌ఖాన్, రంగబాబు, ఆనంద్, సుబ్రహ్మణ్యం, ఫణి, శేషు తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికుల సంక్షేమానికి జగన్ పెద్ద పీట



విట్టంశెట్టి వెంకు



జక్కా కేశవరావు

మచిలీపట్నం టౌన్: రాష్ట్రంలో చేనేత కార్మికుల సంక్షేమానికి పెద్ద పీట వేసింది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డేనని వైఎస్సార్ సీపీ రాష్ట్ర చేనేత విభాగ జాయింట్ సెక్రటరీ విట్టంశెట్టి వెంకు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐదేళ్ల పాలనలో జగన్‌మోహన్‌రెడ్డి నేతన్నల కోసం రూ. 3,706 కోట్లను ఖర్చు చేశారన్నారు. గత టీడీపీ పాలనలో ఆదరణ కోల్పోయిన చేనేత రంగానికి జగన్ సంక్షేమ రంగులు అద్దారన్నారు. నూలు రాయితీ, క్లస్టర్లు, చేనేత పింఛన్‌లు వంటివి అందించి నేతన్నలకు, మగ్గాలకు మహర్దశ తెచ్చారనాన్నారు. నేతన్న నేస్తం పథకం ద్వారా చేనేత కార్మికులకు ఏడాదికి రూ. 24 వేల చొప్పున ఐదేళ్ల పాటు ఇచ్చి ఆత్మహత్యలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దారన్నారు. ఇన్ని రకాలుగా మేలు పొందిన చేనేతలు ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకే ఓటేసి జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుంటారని ఆయన పేర్కొన్నారు.

చేనేతలకు అండగా..

ఘంటసాల: ఐదేళ్ల పాలనలో చేనేత కార్మికులకు అండగా నిలిచిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఏపీ పౌరహక్కుల సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు జక్కా కేశవరావు గురువారం అన్నారు. ఈ సందర్భంగా కేశవరావు మాట్లాడుతూ సరైన జీవనోపాధి లేక ఇబ్బందులు పడుతున్న చేనేత కార్మికులకు జగన్ మోహన్ రెడ్డి సీఎం అవగానే మగ్గానికి రూ.24వేలు చొప్పున ఇచ్చి మమ్మల్ని ఆదుకున్నారన్నారు.

పోస్టల్ బ్యాలెట్ వేసిన 1,333 మంది ఉద్యోగులు

పెడన: నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్‌ను 1,333 మంది ఉద్యోగులు వినియోగించుకున్నట్లు పెడన ఎన్నికల అధికారి పి.వెంకటరమణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 4వ తేదీన మొదలై 9వ తేదీతో పోస్టల్ బ్యాలెట్ ముగిసిందని పేర్కొన్నారు. మొదటి రోజు 212, రెండో రోజు 600, 3వ రోజు 316, 4వ రోజు 133, 5వ రోజు 66, చివరి రోజు ఆరుగురు మాత్రమే పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేశారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, మెడికల్, పోలీస్, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ తదితరులు ఉద్యోగులు వినియోగించుకున్నారన్నారు.

మద్యం సీసాలు స్వాధీనం

కంకిపాడు: అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తిని కంకిపాడు పోలీసులు గురువారం అరెస్టు చేశారు. కోలవెన్ను గ్రామానికి చెందిన పిట్టా నారాయణరావు కంకిపాడు నుంచి మద్యం సీసాలతో వెళ్తుండగా పునాదిపాడు శివారులో పోలీసులు గుర్తించి తనిఖీలు చేశారు. తొమ్మిది మద్యం సీసాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్టు చేసి కోర్టుకు తరలించారు.